


# వేడుకొనుట

***యెహోవా ప్రభావమునకు స్తోత్రము కలుగును గాక !***

***మూలవాక్యము:*** Luke(లూకా సువార్త) 22:31,32

సీమోనూ, సీమోనూ, ఇదిగో సాతాను మిమ్మును పట్టి గోధుమలవలె జల్లించుటకు మిమ్మును కోరుకొనెను గాని నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీకొరకు వేడుకొంటిని; నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని చెప్పెను.

ఏదేని ఒక విషయము కొరకు గాని, అవసరము కొరకు గాని ఎదుటి వ్యక్తిని పదే పదే దీనంగా అడుగటాన్ని వేడుకోవడం అంటారు. పరిశుద్ధ గ్రంథములో ఎవరెవరు ఎవరెవరిని దేనికొరకు వేడుకున్నారో ధ్యానం చేద్దాం.

## 1. మనుష్యులు మనుష్యుల యొద్ద వేడుకొనుట:-

- **ఎస్తేరు రాణి, రాజును వేడుకొనుట** - **Esther(ఎస్తేరు) 4:8**

  వారిని సంహరించుటకై షూషనులో ఇయ్యబడిన ఆజ్ఞ ప్రతిని ఎస్తేరునకు చూపి తెలుపుమనియు ఆమె తన జనుల విషయమై రాజును వేడుకొని అతని సముఖమందు విన్నపము చేయుటకై అతనియొద్దకు పోవలె నని చెప్పుమనియు దాని నతని కిచ్చెను. హతాకు వచ్చి మొర్దెకైయొక్క మాటలను ఎస్తేరుతో చెప్పెను.

- **సౌలు రాజు,సమూయేలు ప్రవక్తను వేడుకొనుట** - **1 Samuel(మొదటి సమూయేలు) 15:25**

  కాబట్టి నీవు నా పాపమును పరిహరించి నేను యెహోవాకు మ్రొక్కు నట్లు నాతోకూడ తిరిగి రమ్మని సమూయేలును వేడుకొనెను.

- **ఏలీయా ప్రవక్త, సారెపతు విధవరాలిని వేడుకొనుట** - **1 Kings(మొదటి రాజులు) 17:10**

  అందుకతడు లేచి సారెపతునకు పోయి పట్టణపు గవినియొద్దకు రాగా, ఒక విధవరాలు అచ్చట కట్టెలు ఏరుచుండుట చూచి ఆమెను పిలిచి - త్రాగుటకై పాత్రతో కొంచెము నీళ్లు నాకు తీసికొనిరమ్మని వేడుకొనెను.




- **లూదియ అనే విస్వాసురాలు, అపో.పౌలు అను దైవసేవకుని వేడుకొనుట - Acts(అపొస్తలుల కార్యములు) 16:15**

  ఆమెయు ఆమె యింటివారును బాప్తిస్మము పొందినప్పుడు, ఆమె--నేను ప్రభువునందు విశ్వాసము గలదాననని మీరు యెంచితే, నా యింటికి వచ్చియుండుడని వేడుకొని మమ్మును బలవంతము చేసెను.

- **అపో.పౌలు థెస్సలొనిక సంఘమును వేడుకొనుట - 2థెస్సలొనీకయులకు 2 : 2**

  మీరు **త్వరపడి చంచలమనస్కులు కాకుండవలెననియు, బెదరకుండవలెననియు,** మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడనుబట్టియు, మనము ఆయనయొద్ద కూడుకొనుటను బట్టియు, మిమ్మును **వేడుకొనుచున్నాము.**

- **అపో.పౌలు కోరింథి సంఘమును వేడుకొనుట - 2కొరింథీ 6:1**

  కాగా మేమాయనతోడి పనివారమై **మీరు పొందిన దేవుని కృపను వ్యర్థము చేసికొనవద్దని మిమ్మును వేడుకొనుచున్నాము.**

- **ప్రభువు సహోదరుడైన యూదా విశ్వాసులను వేడుకొనుట - యూదా 1:3**

  ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణనుగూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగలవాడనై ప్రయత్నపడు చుండగా, **పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు** మీకు వ్రాయవలసివచ్చెను.

## 2. మనుష్యులు దేవుని యొద్ద వేడుకొనుట:-

- **రిబ్కా గర్భఫలం కొరకు ఇస్సాకు దేవుని వేడుకొనుట - Genesis(ఆదికాండము) 25:21**

  ఇస్సాకు భార్య గొడ్రాలు గనుక అతడు ఆమె విషయమై యెహోవాను వేడుకొనెను. యెహోవా అతని ప్రార్థన వినెను గనుక అతని భార్య యైన రిబ్కా గర్భవతి ఆయెను.

- **హిజ్కియారాజు యెహోవా దయను వేడుకొనుట - Jeremiah(యిర్మీయా) 26:19**

  అట్లు పలికి నందున యూదారాజైన హిజ్కియాయైనను యూదా జనులందరిలో మరి ఎవడైనను అతని చంపిరా? యెహోవా వారికి చేసెదనని తాను చెప్పిన కీడును చేయక సంతాప పడునట్లు రాజు యెహోవాయందు భయభక్తులు కలిగి యెహోవా దయను వేడుకొనెను గదా? మనము ఈ కార్యము చేసినయెడల మనమీదికే గొప్ప కీడు తెచ్చు కొందుము అని చెప్పిరి.

- **దాసుని స్వస్థత కొరకు యజమానుడు యేసుక్రీస్తును వేడుకొనుట - Matthew(మత్తయి సువార్త) 8:6**

  ప్రభువా, నా దాసుడు పక్షవాయువుతో మిగుల బాధపడుచు ఇంటిలో పడియున్నాడని చెప్పి ఆయనను వేడుకొనెన

- **కుష్ఠ రోగి స్వస్థత కొరకు యేసుక్రీస్తును వేడుకొనుట - Luke(లూకా సువార్త) 5:12**

  ఆయన యొక పట్టణములో నున్నప్పుడు ఇదిగో కుష్ఠ రోగముతో నిండిన యొక మనుష్యుడుండెను. వాడు యేసును చూచి, సాగిలపడిప్రభువా, నీ కిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవని ఆయనను వేడుకొనెను.

- **కుమారుని స్వస్థత కొరకు తండ్రి యేసుక్రీస్తును వేడుకొనుట - John(యోహాను సువార్త) 4:47,49**

  యేసు యూదయ నుండి గలిలయకు వచ్చెనని అతడు విని ఆయన యొద్దకు వెళ్లి తన కుమారుడు చావ సిద్ధమైయుండెను గనుక ఆయనవచ్చి అతని స్వస్థ పరచవలెనని వేడుకొనెను.

  అందుకా ప్రధాని ప్రభువా, నా కుమారుడు చావక మునుపే రమ్మని ఆయనను వేడుకొనెను.

- **శుభ ప్రయాణము కొరకు ఇశ్రాయేలీయులు వేడుకొనుట - ఎజ్రా 8:21**

  అప్పుడు దేవుని సన్నిధిని మమ్మును మేము దుఃఖపరచుకొని, మాకును మా చిన్న వారికిని మా ఆస్తికిని శుభ ప్రయాణము కలుగునట్లుగా ఆయనను వేడుకొనుటకు అహవా నదిదగ్గర ఉప వాసముండుడని ప్రకటించితిని.

- **కోతకు పని వారిని పంపుమని వేడుకొనుట- మత్తయి 9: 38**

  గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడు కొనుడని తన శిష్యులతో చెప్పెను.

## a. దేవునిని ఎప్పుడు వేడుకోవాలి ?

- **ఆయన సమీపములో వుండగా వేడుకోవాలి : యెషయా : 55:6**

  యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయనను వెదకుడి ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడు కొనుడి.

- **కడవరి వాన కాలమున వేడుకోవాలి : జెకర్యా 10:1**

  కడవరి వానకాలమున వర్షము దయచేయుమని యెహోవాను వేడుకొనుడి




## b. దేవునిని ఎలా వేడుకోవాలి :

- **ఉపవాసము వుండి వేడుకోవాలి :** ఎజ్రా8:23

  మేము ఉపవాసముండి ఆ సంగతినిబట్టి మా దేవుని వేడుకొనగా ఆయన మా మనవిని అంగీకరించెను.

- **కన్నీళ్ళతో వేడుకోవాలి :** ఎస్తేరు 8:3

  అగాగీయుడైన హామాను చేసిన కీడును అతడు యూదులకు విరోధ ముగా తలంచిన యోచనను వ్యర్థపరచుడని కన్నీళ్లతో అతని వేడుకొనగా .

## 3. దయ్యములు దేవుని వేడుకొనుట :-

- **పందుల మందలోనికి పోనిమ్మని వేడుకొనుట -** Matthew(మత్తయి సువార్త) 8:31

  ఆ దయ్యములు నీవు మమ్ముూను వెళ్ల గొట్టినయెడల ఆ పందుల మందలోనికి పోనిమ్మని ఆయనను వేడుకొనెను.

- **పాతాళములోనికి పోవుటకు ఆజ్ఞాపింపవద్దని వేడుకొనుట -** Luke(లూకా సువార్త) 8:31

  వాడు తన పేరు సేన అని చెప్పి, పాతాళములోనికి పోవుటకు తమకు ఆజ్ఞాపింపవద్దని ఆయనను వేడుకొనెను

## 4. యేస్సయ మన కొరకు వేడుకొనుట:-

- యోహాను 14:16- నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండు టకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపి యగు ఆత్మను మీకనుగ్రహించును.

*గనుక ప్రియ సహోదరుడా, సహోదరి మనము దీనమనస్సు ధరించిన వారమై ప్రభువు యొద్దకు వెళ్లి వేడుకుంటే ఆయన తప్పక మన మనవి అంగీకరిస్తారు. ఇలా వేడుకునే అనుభవం పరిశుద్ధాత్మ దేవుడు మీ కందరికి ఇవ్వాలని ప్రార్థిస్తున్నా ను..... ఆమేన్.......*